## ప్రేమగురించి నిజమైన అవగాహన ఎప్పుడేర్పడింది?

# గంటి వెంకటరమణి కథ

# ప్రేమ తెలియని ప్రేయసి

కాలం చెక్కిలిమీది కన్నీటి చుక్కట తాజ్‌మహల్.

ఎవరన్నారలాగని?

ఓ భగ్న ప్రేమికుడు. ప్రేమ... ట్రాష్ ప్రేమ ప్రేమను ప్రేమిస్తుంది. ప్రేమించు ప్రేమకై...

నవ్వు... చెవులు చిల్లులు పడేట్లు నవ్వుతోంది. నవ్వుతూంటే కనుకొలుకుల్లో జారబోయి ఆగిపోయిన కన్నీటి చుక్క.

పెదవుల్ని కసిగా కొరుక్కుంది. ఆమె శరీరం సగం నలిగింది. బడలిక కాదది.. యుగాల నిరీక్షణ తాలూకు వ్యథా... నీరసం. అతను కిటికీలోంచి దూరంగా... చాలా దూరంగా వెదుతూ ఇంకా కనిపిస్తున్నాడు.

ఎండ తాలూకు పడ్డ నీడలా... చీకట్లో పెనుభూతంలా ఆమె పరుపుమీద బోర్లాపడుకుని ఎదుటి నిలువెత్తు అద్దంలోకి చూస్తోంది. ఆ కళ్ళు మత్తుగా వాలిపోతున్నాయి. ప్రేమ ప్రవాహంలో వున్మత్తురాలై కొట్టుకుపోతోంది. పాపిడి పొడవునా జిగేల్ మంటున్న బంగారు గొలుసు. అతనామె కిచ్చిన 'నజరానా'.

ఆగిపోవూ... ఆమె అభ్యర్ధన.

ఎలా ఆగిపోనూ?

నా కోసం...

అదే నాకెలా వీలౌతుంది?

నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు కదూ!

అవునూ...

'మరి నాతోనే వుండిపోమ్మా' ఆమే వేడికోలు

అతను చిత్రంగా నవ్వాడు. ఆ నవ్వులో బాధో, పరిహాసమో తెలీదు. 'ఎస్... నిన్ను



ప్రేమిస్తున్నాను. బ్రతికినంతకాలమూ నువ్వు నాక్కావాలి'.

'మరెందుకుండవమ్మా'

'ఇంటి దగ్గర నా కోసం నా భార్యాపిల్లలు ఎదురు చూస్తుంటారు'

ఆమె ఆవేశంతో ఊగిపోయింది. అతని చెంప ఛెడేల్‌మనిపించింది.

'యూ డెవిల్... రాక్షసి'

'గెట్... గెట్ అవుట్' ఆమె తర్జని చూపించింది. అతనా చీకట్లో కలిసిపోయాడు.

పరుపు క్రింద బోలెడు ఉత్తరాలు.

ప్రేమ విస్వార్థమైంది. అంటే ఆమె ప్రశ్నకి ప్రతిబింబం జవాబు చెబుతోంది. 'మేయర్ ప్లాటానిక్ లా... నిష్కామమైన ప్రేమ స్వచ్ఛంగా స్ఫటికంలా.. వెండి జలతారులా వుంటుంది.

కాదు రెండు శరీరాలు ఏకమై లీనమై తాదాత్మ్యం చెందినప్పుడే ఆ ప్రేమకి పరాకాష్ఠ...

దాన్ని ప్రేమ అనకూడదు. మరేమంటారో? ప్రశ్నకీ, జవాబుకీ తనే కర్తగా ఆమె చెప్పుకుంటోంది.

నీకూ నీవారు లేరూ... నాకూ నావారు లేరు.

'నువ్వు లేనిదే నే బ్రతకలేను'

ఈ మాటలిప్పటికి లక్షా తొంభైసార్లు వినివుంటాను.

అందరి సంగతీ నాకు తెలీదు. నువ్వే నా జీవిత సర్వస్వానివి. అతనామెని తమకంగా పెనవేసుకున్నాడు. అతని వీపు వెనుక రెండు చేతులూ బంధించినట్లు ముడివేసి లెక్క పెట్టుకుంటోంది.

ఒకటి... రెండు... మూడు...

'నువ్వేదో లెక్కపెడుతున్నావు మోహినీ'

'నా పేరు మోహినీ కాదు'

'పోనీ నా ప్రణయ సామ్రాజ్ఞివి...'

'చుప్' ఆమె అతన్ని మాట్లాడనీయలేదు. ఎందుకో ఆగని కన్నీరు చెలియలికట్టని దాటుతున్నాయి.

'నిన్ను నేనూ ప్రేమిస్తున్నాను'

'ప్రేమంటే'

తెలీదు అతను చెప్పాడు.

ఆమె అతన్ని మరింత గాఢంగా పెనవేసుకుంది! నన్ను వదిలి వెళ్ళిపోకు. నువ్వు లేని నాకు బ్రతుకు శూన్యం. ఈ నిశీథిలో నేనొంటరిగా ప్రయాణం చేయలేను'

'నువ్వు పెళ్ళాడవా?'

'ఎవర్నీ'

'నన్నే'

'నిజం... సంభ్రమాశ్చర్యాలతో చూపిందామె. నమ్మలేనట్లు ఆ కళ్ళు పత్తిగింజల్లా మరింత నల్లబడ్డాయి. కనుగుడ్లు తెల్లగా మెరిసిపోతున్నాయి'

'మంచిరోజు చూసి ముహూర్తం పెట్టిస్తాను'

'మీవాళ్ళు ఒప్పుకుంటారా?''

'సందేహం దేనికి?

'నమ్మలేని నిజం కనుక'

'రెండ్రోజులాగు... కమ్మని కబురు నీ చెవిన పడుతుంది'

అతను ఆమెని అరచేతిలో పువ్వులా అతి జాగ్రత్తగా ముట్టుకుంటే కందిపోతుందేమోనన్నంత సుకుమారంగా దరికి తీసుకున్నాడు

అతని విశాల వక్షస్థలంమీద తలవాన్చి ఆమె నెమ్మదిగా అంది.

'కలా! నిజమా!'

'ఏది?'

నేను నిజంగానే ప్రేమిస్తున్నాను... నమ్మవూ'

'ఇప్పుడెవరు కాదన్నారు?'

'నాగురించి నీకు బొత్తిగా తెలీదు'

'తెల్సుకోవాల్సిన పనేమిటి? నిన్ను నిన్నుగా కోరుకున్నవాడిని. నీ గతం మరణించింది. నీ ప్రస్తుతం బతుకుతోంది. నీ భవిష్యత్ పుట్టలేదు. ఇదే నేన్నమ్మిన సూత్రం'

'నాకూ మనసుంది. చెప్పనీ నన్ను'

'ఏం చెప్పాలనుకుంటున్నావు'

'ప్రేమ నిర్వచనం వినాలనుంది'

'ప్రేమ ఒక్కసారే హృదయాంతరాళాల్లోంచి పుడుతుంది. అమర ప్రేమకి చావు లేదు. ఆ ప్రేమ ఫలించకపోతే అప్పుడు చచ్చిపోతుంది'

'అదెలా?'

'నేను చెప్పలేను'

'నేనిదివరకు ఇద్దర్ని ప్రేమించాను'

'నేను నమ్మను'

'ఎందుకని?'

'ప్రేమ ఒక్కసారే ఒకరిపట్లే కలుగుతుంది'

'నిజం... నన్ను చెప్పనీ'

'వినను. నీకు పచ్చని సూత్రధారణ చేయాలి. నీ బతుకు నా బతుకుతో ముడివేయాలి. నేవెడుతున్నాను'

'మళ్ళీ ఎప్పుడు?'

'రెండు మూడురోజుల్లో'

'వెళ్ళగానే ఉత్తరం రాయి'


'ఉత్తరం రాయకుండా వుండగలనా?'

ఆమె గుమ్మం దగ్గర నిలుచుంది. మెట్లు దిగుతూ ఓసారి, గేటుదగ్గర వోసారి, వీధి మలుపు తిరుగుతూ ఓసారి అతను చేత్తో 'వెళ్ళొస్తా' అన్నట్లు సైగచేశాడు. ఆమె అతన్ని కనుచూపుమేర వరకూ మునికాళ్ళ మీద నిలబడి చూసింది.

వసంతం, హేమంతం, శిశిరం గిరున్రిన తిరుగుతున్నాయి. అతని ఉత్తరం ఆఖరిసారి చదివింది.

'వారం రోజులు నన్ను ఇల్లు దాటనీయలేదు.

అమ్మ తిండీ తిప్పలూ మానేసింది.



నాన్న వీధి గుమ్మంలో నా దారికడ్డంగా పెద్దపులిలా వాలుకుర్చీలో కాపలా వున్నాడు.

నిన్ను పెళ్ళాడితే చెల్లెలి బ్రతుకు నాశనం అవుతుందట.

ప్రేమ అనే పదమే లేదంటున్నాడీయన

వరుసగా చెల్లాళ్ళూ కట్టిపడేస్తే పెళ్ళాన్నె నా తలుచుకోరని చెబుతున్నాడీ పెద్దమనిషి.

నిజమేనేమో.

మొదటి రెండు రోజులూ నువ్వులేని వెలితి. భగ్గుమనే గుండె. నిప్పులు కుమ్మరిస్తు న్నట్లు మంట. పేగులు కాలిపోతున్నట్లు కడుపులో బాధ. నా ప్రమేయం లేకుండా నా శరీర భాగాలన్నిటినీ వాషింగ్ మెషీన్‌లో వేసినట్లు భాషకందని వేదన...

నాలుగు రోజులకి సర్దుకున్నట్లనిపించిం ది. చెదరిపోయిన కల గుర్తురానట్లు. నీ మొహమే నాకు కనిపించడం లేదు. నిన్ను భ్రమ పెట్టలేదు నేను. నువ్వు నాక్కావలన్న మాట నేన్నీకు త్రికరణ శుద్ధిగా చెప్పిందే. కానీ... నిన్నింత త్వరగా మరచి పోతాననుకో లేదు.

భగవంతుడా ప్రేమ గురించిన నిజమైన అవగాహన ఇప్పుడేర్పడింది.

అది ఓ మబ్బుతునక.

మళ్ళీ మళ్ళీ వచ్చేది. అంతలోనే పోయేది . అంత శాశ్వతమైనది కానిది. ఎప్పటికప్పు డు కొత్తగా జన్మించేది. మనిషి మనిషికీ మధ్యఏర్పడే రంగురంగుల మెరుపువంటి కోరిక.

ఒక వ్యక్తిమీద ఏర్పడిన ప్రేమ మరో వ్యక్తిపట్ల మరో రకంగా వుంటుందేమో... అనుభవంలేని నేను నీకు ఆశలు కల్పించినం దుకు చింతిస్తున్నాను. నేన్నిన్ను మరచిపోయే ప్రయత్నంలో వున్నాను.

నీకు తగిన గుండె ధైర్యం ఇవ్వాలని కోరుతూ...

కసిగా ఆ వుత్తరాన్ని ముక్కలు చేసి మురికి కాలువలోకి విసిరేసిందామె.

మొట్టమొదటి సారి తనుపడ్డ బాధ మాటలతో చెప్పనలవి కాదు. అతను లేనిదే ఊపిరి ఆడదనుకునే భ్రాంతిలో బ్రతికింది.

ఆ తరువాత అతని తాలూకు స్మృతులే వీ మిగల్లేదు. ఆ గాయం పూర్తిగా మానకముం దే మరోసారి...మరోసారి... చర్విత చరణం గా, పునరావృతంలా రాత్రి వెనుక పగలు మాదిరిగా ప్రేమ పుడుతూ చస్తూ... చస్తూ పుడుతూ... జవాబులేని ప్రశ్న అయిపోతోంది.

'నువ్వుకూడా మోసం చేస్తావేమో?''

'ఛ. నిన్ను పెళ్ళాడాను కదా. ఇంకా ఎందుకీ అపనమ్మకం'

ఆమె చేతివ్రేళ్ళమీద ప్రేమ ఎన్నిసార్లు పుట్టిందో లెక్కపెట్టుకుంటోంది.

'నాకు మీరు కావాలి...'

నేను పరిపూర్ణంగా నీవాడినే డియర్'

'భార్య మరీ చిన్నదైతే ఆ భర్త ఆమెను అపురూపంగా చూసుకుంటాడని విని మి మ్మల్ని కోరుకున్నాను'

'వెల్. భార్య చిన్నదైతే అవగాహనలో ,తేడా వుండదు. నిన్ను వదిలి నేవుండలేను'

'ఇన్నాళ్ళూ ఏమైపోయారు?'

'రుణానుబంధం రూపేణా, పశు పత్నీ

సుతాలయ!' అన్నారు పెద్దలు.

ఆమె అతని పాదాల దగ్గర కూర్చుంది.

ఆమె ప్రతి చర్యనీ అతను జాగ్రత్తగా గమనిస్తున్నాడు.

'మాట్లాడండి'

'నీకు ఇన్నాళ్ళూ ఎలా జరిగేది?'

ఆమె నవ్వింది. విషాదంతో కూడిన ఆ నవ్వు భయంకరంగా వుంది. ఎర్రబడ్డ కళ్ళతో తడబడే మాటల్తో చెప్పింది.

ప్రేమించిన వాడితో బోలెడు నగలతో పారిపోయి వచ్చేశాను. వాడు పరార్... మనం హుషార్. రెండు మూడు నగలమ్మాను. వాడడిగితే చస్తే ఇవ్వలేదు.

'మరి వాటిని అమ్మేశావా బతికేందుకు

'ఉజ్జోగంలో చేరాను. అమ్మనని చెప్పాన ని గుడ్‌బై చెప్పేశాడు. అప్పట్నించే ప్రేమ వేటలో పరుగులు పెడుతున్నాను...

ఆమెని గుండెలమీదకి తీసుకున్నాడు.

అతని గుండెల్లో తలదూర్చి విశ్రాంతి తీసుకుంటోంది.

నిజం... నిజంగా నిజం... దేవదాసు, లైలామజ్ను సలీం అనార్కలి అన్నీ కట్టుకథలే ప్రేమ ఫలించేవరకూ ప్రేమిస్తూనే వుంటాం'.

'నీ ప్రేమకి ఫుల్‌స్టాప్ పడినట్లేనా?' అతనామె చెవిలో గుసగుసలాడాడు. ఆమె పులకరించినట్లు కదిలిపోతోంది. అతను నెలరోజులు సెలవు పెట్టించాడు. కాశ్మీరు నుంచి కన్యాకుమారీ వరకు ఆమెను తనతో తిప్పుకున్నాడు. ఆమె క్షణాల్ని అపురూపంగా దాచుకుంటోంది.

వారం, పదిరోజులూ, నెల దాటుతోంది

హోదాగల కుటుంబంలోంచి వచ్చినట్లు న్నాడు. ఆమెని అతను అతి జాగ్రత్తగా చూస్తున్నాడు.

'ఇక ఈ ప్రేమ వ్యవహారాలకి తెరపడినట్లేనా ప్రీతమ్' అడిగాడతను.

'నా పేరు ప్రీతమ్ కాదు డియర్'

'ఓకే...' అతను మనస్ఫూర్తిగా ఒప్పుకు న్నాడు.

నెలరోజుల తర్వాత ఆమె పక్కమీద లేచి కూర్చుంది. ఆమె పక్కన ఎవరూ లేరు.

నిన్నటి కలలా కరిగిపోయింది ఆమె అనుభవం. అతని బ్రీఫ్ కేస్ లేదు. ఎక్కడికి వెళ్ళినట్లు. మాట మాత్రమైనా



## కళ

"రామూ! నీకు అన్ని కళల్లోకీ ఏ కళంటే ఇష్టం" అడిగాడు టీచర్.

"మా ఎదురింటి 'శశికళ' అంటే చాలా ఇష్టంసార్" టక్కున జవాబిచ్చాడు రాము.

—ఆర్. శ్రీనివాస్ (మంచిర్యాల్)

చెప్పలేదు ఎందుకో?

అతని కోసం వాళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తోందామె. అతని గుర్తుకూడా ఏమీ లేదు. ఎంత చక్కగా మోసపోయిందీ? ఎందుకిలా చేశాడు? తనకి బుద్ధి లేదా?

చేయి కాల్తుందని తెలిసీ నిప్పుని చేత్తో పట్టుకున్నట్లు ఎన్ని రకాలుగా చేదు మింగాలో అన్ని రకాలుగా మింగింది. పోయిన క్షణం తిరిగిరాదు.

ఇకపైన ఎవర్నీ నమ్మకూడదు.

ఎవరికీ అవకాశం ఇవ్వకూడదు.

నిష్కామమైన ప్రేమ త్యాగాన్ని కోరుతుంది.

తనవారి కోసం ఆలోచించలేదు. ఇప్పుడే ప్రేమవల్ల తను గుణపాఠం నేర్చుకుంది.

సంబంధం సాప్తపదీనం అంటారు.

ఏడడుగులు నడిస్తే, అగ్నిసాక్షిగా వివాహం చేసుకుంటే అందులో బాధ్యతా, బంధం మరిన్ని రెట్లు వుంటాయనుకుంది. తనని విడదీయలేదనుకుని సంతోషించింది.

ఇరుగు పొరుగులని పలకరించేందుకు కూడా సాహసం చెయ్యలేకపోయింది. అతని తోడిదే ప్రపంచం అనుకుంది. అతను అర్ధరాత్రో, అపరాత్రో తన పస్తులతో తప్పక తిరిగి వస్తాడని ఆ వెర్రితల్లి ఆశ.

రోజులు గిర్రుమని తిరిగాయి. అతన్ని క్రమంగా మరిచిపోయింది.

విశాలమైన ఆ ఇంట్లో...

ఒంటరిగా ఉండలేక ఆమె క్షణానికోసారి వీధి గుమ్మంలోకి చూడసాగింది.

అతను రాలేదు.

అతను రాడు.

పాల పాకెట్ అందిస్తూ 'మీ కోసం ఎవరో నిన్న రెండుసార్లు వచ్చారు. మీరు అటు వెళ్ళగానే ఇటు వచ్చారు' అన్నాడు. ఆమె జవాబు చెప్పలేదు.

అతను వెళ్ళిపోయాడు.

తలుపు మూసివేసిందామె.

"ఆ తలుపులు ఓ లెక్క కాదు. మమతల తలుపులు మూసే ప్రయత్నం చేయాలి" ఎవరో అంటున్నట్టు అనుకుంది.

'ఓ' ఆమె నీరసంగా మంచంమీద వాలిపోయింది.

కొద్దిసేపటికి తలుపు అవతలివైపు నుంచి తీయమని చెబుతున్న గొంతు వినిపించింది.

ఒకటి... రెండు... మూడు...

'ఒక్కసారి తలుపు తీయి'

ఆమె ఈసారి అల్మిరా తీసి చేతిలో కొన్ని టాబ్లెట్లు పోసుకుంది. ఆపైన చెంబుడు నీళ్ళు తాగింది. క్రమంగా మగత ఆవరించుకుంటోంది. తలుపులు విరగ్గొడుతున్న శబ్దం దూరంగా విన్పిస్తోంది. ఆమె బాగా అలసిపోయింది. తలుపులు విరిగి భళ్ళున క్రిందపడ్డాయి. ఆమె ప్రేమికులు వరుసగా నిలబడిపోయారు. ఆమెభౌతిక కాయంలోంచి వాళ్ళకే వినిపిస్తున్న ప్రశ్న 'ప్రేమంటే...'

జవాబు ఇచ్చే ధైర్యం లేక తలదించుకున్నారు.